చేతులు కట్టుకోవద్దు.. కాళ్లు పట్టుకోవద్దు

పెద్దాపురం మండల రెవెన్యూ కార్యాలయంలోకి అడుగుపెట్టిన వెంటనే ఆయన గది బయట గోడపై వినూత్న గోడప్రతి కనిపిస్తుంది. దానిని తహసీల్దార్ శ్రీనివాస్ మంగళవారం ఏర్పాటు చేశారు. దానిపై కార్యాలయానికి వచ్చే ప్రజలు చెప్పులు విడిచి రావద్దని, చేతులు కట్టుకుని ఒంగి నిల్చోవద్దని, కాళ్లు పట్టుకోవద్దని ప్రస్తావించారు. కన్నీళ్లు పెట్టుకోకండి, ఆత్మగౌరవంతో నేరుగా తనను కలిసి సమస్యలు వివరించవచ్చంటూ ఏర్పాటు చేసిన ఈ గోడప్రతి అందరినీ ఆలోచింపజేస్తోంది. – న్యూస్‌టుడే, పెద్దాపురం

బహుళ పరిజ్ఞానం ఉంటేనే ఇంజినీరింగ్‌లో రాణింపు

- బీటెక్, ఎంటెక్‌లలో రక్షణ రంగ సాంకేతిక కోర్సులు
- ప్రభుత్వ సలహాదారు, డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ డా.సతీష్‌రెడ్డి

ఈనాడు, కాకినాడ, గాంధీనగర్, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం కోర్ బ్రాంచిలకే పరిమితం కాకుండా బహుళ కోణాల్లో పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే రాణించగలుగుతారని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా.సతీష్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూకే పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల (యూసీఈకే) 80వ వార్షికోత్సవం సందర్భంగా రెండురోజుల పాటు జరిగే ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సదస్సుకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం సాంకేతిక విద్యలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చిందన్నారు. 'రక్షణ రంగానికి సంబంధించి డిఫెన్స్ టెక్నాలజీలో ఎంటెక్ కోర్సులను చాలా కళాశాలలు తీసుకువస్తున్నాయి. ఐఐటీ హైదరాబాద్‌లో ఈ కోర్సును ప్రకటించారు. ఇదే కాకుండా బీటెక్‌లో మైనర్ డిగ్రీ కోర్సును తీసుకువచ్చారు. రక్షణ రంగంలో వస్తున్న మార్పులు, దేశంలో ఏర్పాటవుతున్న వేల పరిశ్రమలకు అవసరమైన కోర్సులను తీసుకురావడం వల్ల వచ్చే వికసిత్ భారత్ లక్ష్యాలకు చేరువ కాగలం' అని విశ్వాసం వ్యక్తం చేశారు.

యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు డా.సతీష్‌రెడ్డి, జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ పద్మరాజు, వైస్ ప్రిన్సిపల్స్ దీక్షితులు, స్వరూపారాణి

సివిల్ ఇంజినీరింగ్‌కు మంచి భవిష్యత్తు..

నిర్మాణరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బహుళ సాంకేతికతను నేర్చుకున్న సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కశ్మీర్‌లోని చీనాబ్ వంతెన నిర్మాణంలో కీలకపాత్ర వహించిన జియోటెక్నికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మాధవీలత అన్నారు. సివిల్ ఇంజినీరింగ్ అనేది భవనాలు నిర్మించడం, బ్రిడ్జిలు కట్టడంలో ఆగిపోకుండా, వాతావరణ మార్పులు, సుస్థిరమైన విధానాలు, భూకంపాలు, వరదలు, నీటి సమస్య ఎలా ఎదుర్కోవాలి వంటి వాటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. జేఎన్‌టీయూకే ఉప కులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎంటెక్‌లో కొత్తగా మూడు కోర్సులను తీసుకువస్తున్నట్లు చెప్పారు. యూసీఈకే ప్రిన్సిపల్ కె.పద్మరాజు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా దేశానికి వేలాది మంది ప్రతిభావంతులైన ఇంజినీర్లను కళాశాల అందించిందన్నారు. అనంతరం పద్మవిభూషణ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ముంబయి) ఎమెరిటస్ ప్రొఫెసర్ ఎం.ఎం.శర్మ వర్చువల్ విధానంలో ప్రసంగించారు. మరికొందరు ప్రముఖ విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు ఇంజినీరింగ్‌లో వస్తున్న మార్పులపై వివరించారు. యూనివర్సిటీ డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

రామవరంలో తీవ్ర ఉద్రిక్తత

- కూటమి, వైకాపా శ్రేణుల వాగ్వాదం, తోపులాట
- అటు ఎమ్మెల్యే, ఇటు మాజీ ఎమ్మెల్యేల రాక
- ఇరువర్గాలను అదుపు చేసిన పోలీసులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి, వైకాపా శ్రేణుల మధ్య వాగ్వాదాలు, తోపులాటలతో మంగళవారం అనపర్తి మండలం రామవరంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఈనెల 12న స్థానిక వైకాపా నాయకుడు సబ్బెళ్ల కృష్ణారెడ్డి, మరికొందరిపై, వారి ఇళ్లపై తెదేపా నాయకులు దాడి చేశారని ఆరోపిస్తూ వైకాపా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి పరామర్శకు పిలుపునిచ్చారు. దాదాపు 150 మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి రామవరం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా కృష్ణారెడ్డిని పరామర్శించి, దాడికి సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు బయలుదేరారు. నల్లమిల్లి రావడానికి వీల్లేదంటూ వైకాపా శ్రేణులు అడ్డుకోవడంతో వాతావరణం వేడెక్కింది. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు రామవరం చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. పోలీసులు చెదరగొట్టి పరిస్థితిని అదుపు చేశారు. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆయనతో సహా ఇతర వైకాపా శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకుని కడియం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డికి సర్ది చెబుతున్న పోలీసులు

వైకాపా విధ్వంసకర చర్యలకు నిదర్శనం

అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. . వైకాపా విధ్వంసకర చర్యలకు ఈ ఘటనే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. వైకాపా నాయకుల ఇళ్లపై దాడి జరిగిందంటూ కట్టుకథను అల్లి ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, ఏ వైకాపా నాయకుడి శరీరంపై గాయాలు లేకుండానే తెదేపా నాయకులు దాడి చేశారంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం సీఎం చంద్రబాబు పర్యటనకు అనపర్తి నుంచి కూటమి శ్రేణులు భారీ ర్యాలీగా వెళ్లారని, కార్యక్రమం విజయవంతమైందన్నారు. అది చూసి ఓర్వలేకనే నియోజకవర్గంలో దాడులు, అరాచకాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కృష్ణారెడ్డిని పరామర్శిస్తే అసలు నాటకం బయటపడుతుందనే భయంతోనే వైకాపా నాయకులు గొడవ సృష్టించారని.. నిజంగా దాడి జరిగితే పోలీసులతో విచారణ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

- మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైకాపా కార్యకర్తల ఇళ్లపై దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులను పరామర్శించడానికి వెళ్లిన తనను అన్యాయంగా అరెస్టు చేశారన్నారు.

అనంతబాబు పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు.. జైల్లో తనకు ప్రత్యేక వసతులు, ఇంటి భోజనం కల్పించాలని వేసిన పిటిషన్‌పై మంగళవారం రాజమహేంద్రవరం కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి వాదనలు వినేందుకు ఈ నెల 16కు న్యాయమూర్తి వాయిదా వేశారు.

- సాక్షులను బెదిరించిన కేసుకు సంబంధించి ఏ2, ఏ3 బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. దీనిపై ఆదేశాలు ఇచ్చేందుకు 16కు కోర్టు వాయిదా వేసినట్లు ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు.

ముద్రగడ మృతికి సంతాపం

పెద్దాపురం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి మృతికి పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప మంగళవారం సంతాపం వెలిబుచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

ఉపాధ్యాయుల ఆందోళన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పికెటింగ్ పేరుతో ఇక్కడ నిరసన తెలిపారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కె.కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ 2023, జులై నుంచి అమలు కావాల్సిన పీఆర్సీ మూడేళ్లయినా ఆచరణకు నోచుకోలేదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, ఇతర భారాలతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను పెద్ద సంఖ్యలో తరలించి, విద్యార్థులకు అన్యాయం చేయొద్దన్నారు. అనంతరం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఫ్యాప్టో ప్రధాన కార్యదర్శి సీహెచ్.సూరిబాబు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మోర్త శ్రీనివాస్, బొజ్జా శరత్, రవిచక్రవర్తి, సీహెచ్.రవి, సుబ్రహ్మణ్యం, కూర్మారావు, కేవీవీ నగేశ్, కె.సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

పవన్‌కల్యాణ్‌ను కలిసిన నానాజీ

సర్పవరం (కరప): ముంబయిలో చికిత్స పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ మంగళవారం కలిసి పరామర్శించారు. భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీల్లో తల్లిదండ్రుల సమావేశాలు తప్పనిసరి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా తల్లిదండ్రుల సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన అసిస్టెంట్ కలెక్టర్ ప్రియాతో కలిసి ఐసీడీఎస్ సీడీపీవోలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశాల్లో పిల్లల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చాకుతో దాడి ఘటనలో మాజీ కౌన్సిలర్ భర్త మృతి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలుకు చెందిన బచ్చల కల్యాణ్ స్థానిక ఎస్సీపేట రెండో వార్డు మాజీ కౌన్సిలర్ లింగం సంధ్య భర్త అర్జున్(30)పై మంగళవారం రాత్రి చాకుతో దాడి చేయగా చనిపోయాడని ఎస్సై రామకృష్ణ తెలిపారు. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం. . పొట్టపై తీవ్రగాయాలైన అర్జున్‌ను స్థానికులు పిఠాపురంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఉదయం నుంచి కల్యాణ్ మరికొందరు అర్జున్‌తో కలిసి తిరిగారు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇంటిలో ఉన్న అర్జున్‌ను మరొకరి సాయంతో బయటకు తీసుకొచ్చి చాకుతో దాడి చేశాడు. ఆసుపత్రిలో చికిత్సపొందుతూ అర్జున్ చనిపోయాడు. ఎస్సై రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని వివరించారు. తెదేపా తరపున కౌన్సిలర్‌గా విజయం సాధించిన లింగం సంధ్య సార్వత్రిక ఎన్నికలప్పుడు వైకాపాలో చేరారు. ఏప్రిల్‌లో ఈమె పదవీ కాలం ముగిసింది.

లింగం అర్జున్ (పాత చిత్రం)

జాతరకు వచ్చి మృత్యు ఒడికి..

పంపా రిజర్వాయర్‌లో జారిపడిన విద్యార్థి

అన్నవరం, న్యూస్‌టుడే: అమ్మవారి జాతరకు స్నేహితుడి ఇంటికి వచ్చిన ఓ విద్యార్థి అన్నవరం పంపా రిజర్వాయర్‌లో ప్రమాదవశాత్తు జారిపడి మృత్యువడికి చేరాడు. ఎస్సై శ్రీహరిబాబు తెలిపిన వివరాలివీ.. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన బాల సాత్విక్(21) భీమవరం డీఎన్ఆర్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. కాకినాడ జిల్లా అన్నవరంలో మరిడమ్మ జాతర సందర్భంగా స్నేహితుడు ఇంటికి సోమవారం వచ్చాడు. జాతరలో అందరితో సరదాగా గడిపిన వారు మంగళవారం ఉదయం స్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం పంపా ఘాట్‌వద్దకు వెళ్లి కాసేపు సరదాగా గడిపారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో రిజర్వాయర్‌లోకి వెళ్లగా లోతు ఉండటంతో జారిపడ్డాడు. గమనించిన స్నేహితులు, మరో ఇద్దరు బయటకు లాగే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. సమాచారం అందుకున్న పోలీసులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సిబ్బంది మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఏడేళ్లకే నిండు నూరేళ్లు

కుక్క దాడిలో గాయపడిన బాలుడి మృతి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: అమ్మ చేతి గోరుముద్దలే తినే పసితనం.. ఆడిపాడాల్సిన వయసు.. విధి వక్రీకరించి ఏడేళ్లకే నిండు నూరేళ్లు నిండిపోయాయి. కుక్క దాడిలో గాయపడిన బాలుడు మృతిచెందిన దయనీయమిది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తికి చెందిన బీశెట్టి లక్ష్మణ్, దుర్గ దంపతులు. అతను ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు సాయి గణేష్(7) స్థానికంగా 2వ తరగతి చదువుతున్నాడు. జూన్ 14న లింగంపర్తిలోని సత్రం పంపు కాలనీలోని ఇంటి వద్దే కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వెంటనే ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి రేబిస్ వ్యాక్సిన్ వేయించారు. ఆ తర్వాత నుంచి పాఠశాలకు యథావిధిగా వెళ్లి వచ్చేవాడు. వారం నుంచి అనారోగ్యంగా ఉండటంతో మూడురోజుల క్రితం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. అక్కడ చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆరోగ్యం కుదుటపడి క్షేమంగా ఇంటికి వస్తాడనుకుంటే.. కానరాని లోకాలకు వెళ్లిపోయావా అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకున్న లింగంపర్తి గ్రామస్థులు ఆందోళన చెందారు. వీధి కుక్కల బెడదకు పరిష్కారం చూపాలని కోరారు.

సాయి గణేష్ (పాత చిత్రం)

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	15,000
పాతకాయ: గండేరా	24,000
గటగట	22,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	21,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-15,500
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

చెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	274-00
స్కిన్‌లెస్	310-00

తాగునీటి ట్యాంకులో దూకి యువకుడి ఆత్మహత్య

రాజేంద్ర (పాత చిత్రం)

నల్లజర్ల, న్యూస్‌టుడే: తాగునీటి ట్యాంకులో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇది. నల్లజర్ల సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజేంద్ర(22) తొమ్మిది నెలల క్రితం అయ్యవరంలోని త్రీఎఫ్ ఆయిల్‌పామ్ కర్మాగారంలో షిఫ్ట్ ఆపరేటర్‌గా చేరాడు. సోమవారం రాత్రి 10 గంటలకు విధులకు వచ్చిన రాజేంద్ర కనిపించకపోయే సరికి సహచరులు సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అతడు తాగునీటి ట్యాంక్‌లో దూకినట్లు గుర్తించి అధికారులకు తెలియచేశారు. కర్మాగారం హెచ్.ఆర్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ, ఎస్సై ఆంజనేయబాబు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

బैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ROSARB ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)

5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 0883-2490509, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన అనుబంధం IV-A ((రూల్ 6(2) & 8(6) చూడగలరు))

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు నదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత/లు / తనఖాదారు/హామీదారు/లు/తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు/ రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1	**ఋణగ్రహీత/లు /హామీదారు/ తనఖాదారు/లు : 1) శ్రీ మేడిది లక్ష్మి వాణి (ఋణగ్రహీత), తండ్రి : మేడిది సూరిబాబు,** డి.నెం.21-16-4, సిరంగు వీధి, వెంటనగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003. **ఖాతా నెం.75870600004851 మరియు 75870600004854. 2) శ్రీ మేడిది సూరిబాబు, (సహ-ఋణగ్రహీత), తండ్రి : మేడిది సూర్యనారాయణ,** డి.నెం.21-16-4, సిరంగు వీధి, వెంటనగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003. **ఖాతా నెం.75870600004851 మరియు 75870600004854** **మొత్తం బకాయి : రూ.50,43,839/- (తేది.09-06-2025** నుండి వర్తించని వడ్డీ + సర్వ్ చేయబడని వడ్డీ, లీగల్ మరియు ఇతర బ్యాంకు చార్జీలు ఏమైనా ఉన్నట్లయితే) **స్థిరాస్తి వివరములు :** కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేచర్లపేట ఏరియా (రైతు బజార్ సమీపంలో), కాపులవారి వీధి, సీతారామ నగర్, వార్డు నంబర్: 6, బ్లాక్ నంబర్: 3 లో గల ఆర్.ఎస్. నంబర్ : 249, పట్టా నంబర్: 75, డోర్ నంబర్: 3-11-82/2 లో ఉన్న 100 చదరపు గజాల విస్తీర్ణంలోని (జి+3) నివాస గృహ భవనంకు **హద్దులు: తూర్పు:** 30 అడుగులు లేదా 9.14 మీటర్లు---కోన సూర్యనారాయణ కాంపౌండ్ వాల్, **పడమర:** 30 అడుగులు లేదా 9.14 మీటర్లు---మున్సిపల్ సిమెంట్ రోడ్డు, **ఉత్తరం:** 30 అడుగులు లేదా 9.14 మీటర్లు---చక్కపల్లి నూక నాగేంద్ర గాయత్రి ప్రభాకర్ రావు స్థలం, **దక్షిణం:** 30 అడుగులు లేదా 9.14 మీటర్లు---యేనుగుల్ల సరోజిని బేబి ఇల్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం** **రిజర్వు ధర : రూ.53,24,000/-** **ధరావతు : రూ.5,33,000/-** **బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ.15,000/-**

ఈ వేలం తేది & సమయం : 06-08-2026, సమయం : మధ్యాహ్నం గం. 02-00 ల నుండి సాయంత్రం గం.06-00 ల వరకు వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 05-08-2026, ఉదయం గం.11.00 ల నుండి మధ్యాహ్నం గం.03.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : https://bankofbaroda.bank.in/e-auction మరియు https://baanknet.com లింక్‌ను చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.: 75699 61199 నందు సంప్రదించగలరు.

తేది : 13-07-2026, ప్రదేశం : రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : గాంధీ బొమ్మ దగ్గర, జాంపేట, రాజమహేంద్రవరం

స్వాధీనత ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన డిమాండ్ నోటిసు జారీ చేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మరియు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తము చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు క్రింద తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దిగువ ఆస్తులతో ఏ విధమైన వ్యవహారములు జరుపరాదనియు మరియు ఈ ఆస్తులకు సంబంధించిన ఏదైనా వ్యవహారములు జరిపిన ఎడల రుణగ్రహీత మరియు హామీదారుల నుండి **ది జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తమును మరియు దానిపై తదుపరి వడ్డీకి బద్ధులై ఉంటారని ముఖ్యంగా రుణగ్రహీత మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నోటీసు వివరాలు

| స. నెం. | రుణగ్రహీత / హామీదారుల పేర్లు | బ